భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# అక్రమ మద్యం విక్రయం.. వ్యక్తి అరెస్ట్



**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా:** బోధన్ పట్టణ శివారులోని ఆటోనగర్ ప్రాంతానికి చెందిన గయిని నాగేశ్‌ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నాగేశ్ తన కిరాణా షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు రైడ్ చేశారు. 2.16 లీటర్ల IML మద్యంను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ పోలీస్ ఎస్‌హెచ్‌వో వెంకట్ నారాయణ, ఎక్సైజ్ ఎస్సై జలీల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఎవరైనా అక్రమ మద్యం క్రయవిక్రయాలను నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

© 2025 Bharath Samachar